


హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట

# సంతాపము

**మూలవాక్యము:-** **మత్త 26:75** కనుక కోడి కూయక మునుపు నీవు నన్నెరుగనని ముమ్మారు చెప్పెదవని యేసు తనతో అనిన మాట పేతురు జ్ఞాపకము తెచ్చుకొని వెలుపలికి పోయి సంతాపపడి యేడ్చెను.

సంతాపము అనగా పశ్చాత్తాప పడటం, మనం చేయరాని తప్పు చేసి, దానిని తెలుసుకున్నప్పుడు పశ్చాత్తాప పడతాము. కాని చాలా సందర్భాలలో మనుష్యులమైన మనము తప్పు చేసి కూడ పశ్చాత్తాపపడము, బాధపడము, దుఃఖపడము. మరి దేవుడు మనం చేసిన తప్పులకి, క్రియలకి చాలా సందర్భాలలో సంతాపము నొందినట్లు పరిశుద్ధ గ్రంథంలో చూడవచ్చు. మహోన్నతుడైన దేవుడు, ఆకాశమందున్న దేవుడు ఆయన చేసిన మనుష్యుల క్రియల వలన సంతాపము నొందాడు అంటే అది ఎంత బాధాకరమైన విషయము. దీనిని బట్టి సంతాపాన్ని రెండు రకాలుగా చెప్ప వచ్చు.

1. **మనుష్యుల సంతాపము**
2. **దేవుని సంతాపము**

## I. మనుష్యుల సంతాపము:-

### 1. యోసేపు సహోదరులతో చెప్పిన మాట:-

**ఆది 45:5** అయినను నేనిక్కడికి వచ్చునట్లు మీరు నన్ను అమ్మి వేసినందుకు దుఃఖపడకుడి; అది మీకు సంతాపము పుట్టింపనియ్యకుడి; ప్రాణ రక్షణ కొరకు దేవుడు మీకు ముందుగా నన్ను పంపించెను.

## II. దేవుని సంతాపము:-

### 1. నరులను చేసినందుకు సంతాపము:- ఆది 6:6

తాను భూమి మీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను. సంతాపము నొందడం అంటే హృదయములో నొచ్చుకొనుట.

### 2. మోషే ప్రార్థన - దేవుని సంతాపము:- నిర్గమ 32:12

ఆయన కొండలలో వారిని చంపునట్లును భూమి మీద నుండి వారిని నశింపజేయునట్లును కీడు కొరకే వారిని తీసికొని పోయెనని ఐగుప్తీయులు ఏల చెప్పుకొనవలెను? నీ కోపాగ్ని నుండి మళ్లుకొని నీవు నీప్రజలకు ఈ కీడు చేయక దాని గూర్చి సంతాపపడుము.

### 3. చెప్పిన మాట గురించి సంతాపపడుట:- నిర్గమ 32:14

అంతట యెహోవా తన ప్రజలకు చేసెదనని చెప్పిన కీడును గూర్చి సంతాపపడెను.

**4. ఇశ్రాయేలీయుల నిట్టూర్పులను గూర్చి యెహోవా సంతాపపడి రక్షించుటః- న్యాయా 2:18**

తమ శత్రువులు తమ్మును బాధింపగా వారు విడిచిన నిట్టూర్పులు యెహోవా విని సంతాపించి వారి కొరకు న్యాయాధిపతులను పుట్టించి, ఆయా న్యాయాధిపతులకు తోడైయుండి వారి దినములన్నిటను వారి శత్రువుల చేతులలో నుండి ఇశ్రాయేలీయులను రక్షించెను.

**5. మాటిమాటికి దేవుని శోధించి సంతాపము కలుగజేసిరిః- కీర్త 78:41**

మాటిమాటికి వారు దేవుని శోధించిరి మాటిమాటికి ఇశ్రాయేలు పరిశుద్ధ దేవునికి సంతాపము కలిగించిరి.

**6. విసికిపోవునంతగా సంతాపము నొందుటః- యిర్మీ 15:6**

యెహోవా వాక్కు ఇదే; నీవు నన్ను విసర్జించియున్నావు, వెనుకతీసియున్నావు గనుక నిన్ను నశింపజేయునట్లు నేను నీ మీదికి నా చేతిని చాచియున్నాను; సంతాపపడి నేను విసికియున్నాను. చాచిన చేయితో అద్భుతాలు చేసిన దేవుడు ఇప్పుడు నశింపజేయటానికి చేతిని చాచియున్నాడు.

**7. కీడును గూర్చి సంతాపము నొందుటః- యిర్మీ 42:10**

నేను మీకు చేసిన కీడును గూర్చి సంతాపమొందియున్నాను. మీరు తొందరపడక యీ దేశములో కాపురమున్న యెడల పడగొట్టక నేను మిమ్మును స్థాపింతును, పెల్లగింపక నాటెదను.

**హెచ్చరికః-**

**సంతాపపడక శిక్షించుటః-**

**యెహె 24:14** యెహోవానైన నేను మాట యిచ్చియున్నాను. అది జరుగును నేను నెరవేర్చెదను నేను వెనుక తీయను, కనికరింపను, సంతాపపడను, నీ ప్రవర్తనను బట్టియు నీ క్రియలను బట్టియు నీకు శిక్షవిధింపబడును, ఇదే యెహోవా వాక్కు.

**ముగింపుః-**

మన ప్రవర్తనను బట్టి విసికిపోయిన దేవుడు సంతాపపడక శిక్షిస్తాను అంటున్నాడు. జాగ్రత్త పడుదాం. దేవుని ఉగ్రతను తప్పించుకుందాం. మన పాప దోషములను తెలుసుకొని, వాటిని దిద్దుకొని, వాటి విషయమై దేవుని సన్నిధిలో పశ్చాత్తాప పడి ఆయన కనికరమును పొందుకుందాం.

అట్టి కృప పరిశుద్ధాత్మ దేవుడు మనకు దయ చేయును గాక! ఆమేన్...